క్లుప్తంగా

బాధ్యతల స్వీకరణ



మొక్క అందజేస్తున్న సీఐ కొండల్‌రావు

ఆలేరు : ఆలేరు ఎస్‌ఐగా ఎస్‌.వినయ్‌ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల శిక్షణ పూర్తి చేసుకుని మొదటి పోస్టింగ్‌లో ఆలేరు పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన వినయ్‌ను సీఐ కొండల్‌రావు మొక్క అందజేసి అభినందించారు.

రామన్నపేట ఎస్‌ఐగా నాగరాజు



రామన్నపేట : రామన్నపేట ఎస్‌ఐగా డి.నాగరాజు గురువారం బాధ్యతలు స్వీకరించారు. మీర్‌పేటలో పని చేస్తున్న ఆయన ఇటీవల రామన్నపేటకు బదిలీ అయ్యారు. ఇక్కడ ఎస్‌ఐ గా విధులు నిర్వహించిన పి.మల్ల య్యను మీర్‌పేటకు బదిలీపై వెళ్లారు.

దరఖాస్తు చేసుకోవాలి

అడ్డగూడూరు : ఓపెన్‌ ఓపెన్‌ టెన్త్‌, ఇంటర్మీడియట్‌ ప్రవేశాలకు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాలలో దరఖాస్తులు చేసుకోవాలని ప్రధానోపాధ్యాయులు వి. నర్సిహారెడ్డి గురువారం ఒక ప్రకనలో తెలిపారు. ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలకు పదోతరగతి ఉత్తీర్ణత సర్టిఫికెట్‌, ఆధార్‌, టీసీ సర్టిఫికెట్‌, పాస్‌ ఫోటో.. ఓపెన్‌ టెన్త్‌ ప్రవేశాలకు బర్త్‌, టీసీ సర్టిఫికెట్‌ పాస్‌ ఫోటో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

నేడు విద్యుత్‌ సరఫరాలో అంతరాయం

భువనగిరి : పట్టణంలోని వినాయక చౌరస్తా నుంచి ఎస్‌ఎల్‌ఎన్‌ఎస్‌ డిగ్రీ కళాశాల వరకు శుక్రవారం విద్యుత్‌ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్‌ శాఖ పట్టణ ఏఈ సాయికృష్ణ గురువారం ఒకప్రకటనలో తెలిపారు.

మోత్కూరు : మున్సిపల్‌ పరిధిలోని బుజిలాపురం గ్రామంలోని 132/33కేవీ విద్యుత్‌ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 6గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు త్రిఫేజ్‌ కరెంటు సరఫరా నిలిపి వేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ ప్రభాకర్‌ రెడ్డి గురువారం తెలిపారు. మోత్కూరు, ఆత్మకూరు(ఎం), గుండాల, అడ్డగూడూరు మండలాలకు త్రిఫేజ్‌ కరెంటు నిలిపి వేయనున్నట్లు తెలిపారు.

అడ్డగూడూరు : మండలంలో మానాయికుంటలోని సబ్‌ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శుక్రవారం పలు గ్రామాల్లో విద్యుత్‌ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుంతుందని విద్యుత్‌ శాఖ ఏఈ ఉమ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయత్రం 4గంటల నుంచి 6గంటల వరకు వెల్దేవి, మానాయికుంట, గట్టుసింగారం, ఇండస్ట్రియల్‌ ఫీడర్లకు విద్యుత్‌ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు.

వలిగొండ : మండలంలోని అరూర్‌, పులిగిల్ల సబ్‌ స్టేషన్లలో మరమ్మతులు కారణంగా శుక్రవారం మధ్యాహ్నం 1గంట నుంచి సాయంత్రం 5గంటల వరకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్‌ ఏఈ నర్సింహ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

జానపద ఉత్సవాలను జయప్రదం చేయాలి

రామన్నపేట : మండల కేంద్రంలో వచ్చే నెల 20,21,22 తేదీల్లో నిర్వహించనున్న జానపద సాంస్కృతిక ఉత్సవాలను జయప్రదం చేయాలని ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఉత్సవాల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవాల ఆహ్వాన సంఘం కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడి గా సీపీఎం కేంద్ర కమిటీ మాజీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు, అధ్యక్షుడిగా కూరెళ్ల నర్సింహాచారి, సలహాదారుడిగా మేక అశోక్‌రెడ్డి కార్యదర్శిగా ఈర్లపల్లి ముత్యాలు కోశాధికారిగా గంటెపాక శివకుమార్‌, ప్రచార కార్యదర్శిగా కందుల హన్మంత్‌ను ఎన్నుకున్నారు. సమావేశంలో రాంపల్లి రమేష్‌, అవ్వారి గోవర్ధన్‌, దేశపాక రవి, జెల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం పాల్గొన్నారు.

సీఎం సభను అడ్డుకుంటాం

మోత్కూరు : గీత కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్‌ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఈ నెల 14న తిరుమలగిరిలో నిర్వహించనున్న సీఎం రేవంత్‌రెడ్డి సభను అడ్డుకుంటామని తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొల్కపురి శ్రీకాంత్‌ గౌడ్‌, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిత్తలూరి కృష్ణమూర్తి గౌడ్‌ అన్నారు. మోత్కూరు మున్సిపల్‌ పరిధిలోని జామచెట్లబావి గ్రామంలో గురువారం గీత కార్మికులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో గీత సొసైటీ అధ్యక్షులు బీసు సత్తయ్య గౌడ్‌, నాయకులు మరిపల్లి భిక్షం, మల్లేషం, కొమురెల్లి, గనగాని ఐలేను, రమేష్‌, సత్యనారాయణలు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

రాజాపేట : మండలంలోని పారుపల్లి గ్రామంలో గురువారం మెడిసిటీ హాస్పిటల్‌ మేడ్చల్‌ బ్రాంచ్‌ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. వైద్య శిబిరంలో వైద్యులు మైత్రేయీ, సాయిల్‌, నివేదిత, కీర్తి, వెంకటాద్రి పాల్గొన్నారు.

ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు


భువనగిరి : బీజేపీ జిల్లా కార్యాలయంలో వివిధ రంగాలకు చెందిన పలువురిని సన్మానిస్తున్న ఆ పార్టీ నాయకులు


భూదాన్‌పోచంపల్లి : సామూహిక పుష్పార్చనలో పాల్గొన్న భక్తులు

భువనగిరి : పట్టణ కేంద్రంలో గురుపౌర్ణమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. బీజేపీ జిల్లా కార్యాలయంలో వివిధ రంగాలకు చెందిన పలువురిని సన్మానించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు అశోక్‌ మాట్లాడుతూ సమాజంలో గురువుల పాత్ర గొప్పదని.. గురువులు త్రిమూర్తి స్వరూపులన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు రత్నపురం బలరాం, జిల్లా కౌన్సిల్‌ సభ్యులు కోళ్ల భిక్షపతి, పాదరాజు ఉమాశంకర్‌, సుర్వి శ్రీనివాస్‌గౌడ్‌, లక్ష్మీనారాయణ, నీలం రమేష్‌, జనగాం నర్సింహాచారి, ఉడుత భాస్కర్‌, కృష్ణాచారి, మదిర మల్లేశం, తోటకూరి యాదయ్య, విశ్వరూప, మాస్టర్‌ కృష్ణ, రమేష్‌ ఉన్నారు.

నాగిరెడ్డిపల్లిలోని రమణేశ్వరంలో ..

మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ పరిధిలో గల రమణేశ్వరంలోని శివశక్తి షిర్డి సాయి అనుగ్రహ పీఠంలో గురు పూర్ణిమ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సందర్భంగా సిద్ధగురు రమణానంద మహర్షి గురువుల ప్రాధాన్యతను వివరించారు. అంతకు ముందు శివలింగాలకు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం రమణానంద మహర్షినికి పాదాపూజ చేశారు.

భక్తాంజనేయస్వామి దేవాలయంలో..

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయస్వామి దేవాలయంలో గురుపౌర్ణమిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు, యజ్ఞం, సామూహిక పుష్పార్చన నిర్వహించారు. అనంతరం భక్తాంజనేయస్వామికి నవగ్రహ మూర్తులకు సహస్ర నామార్చన, అఖండ హారతి, నైవేద్య నివేదన చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్‌ కడవేరు వెంకటేశం, భోగ విజయ్‌కుమార్‌, సీత కృష్ణ, దోర్నాల శ్రీనాథ్‌, యాదగిరి, కరుణాకర్‌, ధర్మకర్తలు ముదిగొండ యాదగిరి, వెంకటేశం, రవ్వ లక్ష్మయ్య, కేమ విష్ణు, వేముల ఆనంద్‌ పాల్గొన్నారు.

రామన్నపేట : మండలకేంద్రంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ పూజారి నాగ సీతారామశాస్త్రిని బీజేపీ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గవర్గ ఇన్‌చార్జ్‌ నకిరేకంటి మొగులయ్య, స్టేట్‌కౌన్సిల్‌ సభ్యుడు వనం అంజయ్య, జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ, మండలఅధ్యక్షుడు మధుకర్‌రెడ్డి, దావనూరి వెంకటేశం, స్వామి, రమేష్‌ పాల్గొన్నారు.

షిర్డీ సాయిబాబా ఆలయంలో..

మోత్కూరు : మున్సిపల్‌ కేంద్రంలోని శ్రీ షిర్డీ సాయి బాబా ఆలయంలో గురువారం గురు పౌర్ణమి వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ షిర్డీ సాయి సేవా సంస్థాన్‌ ట్రస్టు ఆధ్వర్యంలో కాగడ హారతి, అభిషేకం, అర్చనలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌ కమిషనర్‌ కె.సతీష్‌కుమార్‌, మున్సిపల్‌ మాజీ చైర్‌పర్సన్‌ తీపిరెడ్డి సావిత్రమ్మ, మాజీ సర్పంచ్‌ బయ్యని పిచ్చయ్య, మాజీ కోఆప్షన్‌ సభ్యులు గనగాని నర్సింహ, ఎగమాటి అరుణరాంరెడ్డి దంపతులు, ట్రస్టు నిర్వాహకులు కె.మహేందర్‌, సోమయ్య, గుజ్జ వెంకటరమణ, నర్సింహ, బాలాజీ, చంద్రశేఖర్‌, శివ, వంశీ, ప్రసాద్‌, భాను నగేష్‌, నర్మద పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయంలో గురువారం గురుపౌర్ణమి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు చంద్రశేఖర శాస్త్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బొమ్మలరామారం : మండలంలోని పెద్ద పర్వతాపూర్‌ గ్రామంలోని శ్రీ సాయి దత్త పీఠం సాయి ధామం సేవాశ్రమంలో గురువారం ఆశ్రమ పీఠాధిపతులు స్వామి శ్రీ రామానంద ప్రభూజి ఆధ్వర్యంలో గురు పౌర్ణమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. శ్రీ సాయినాధ విగ్రహానికి సహస్రనామంతో లక్ష పుష్పార్చన నిర్వహించారు. శ్రీ రామానంద ప్రభు జీ మాట్లాడుతూ గురువు యొక్క విశిష్టతను వివరిస్తూ గురువు చేసిన సేవలను సవివరంగా వివరించారు. ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాల విద్యార్థులు నృత్యంతో వచ్చిన భక్తులను అలరించారు. అన్న ప్రసాదాన్ని వితరణ చేశారు.


బొమ్మలరామారం: సాయిధామం సేవాశ్రమంలో గురుపౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న భక్తులు


ఆత్మకూరు(ఎం) : సాయిబాబా దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు


ఆలేరురూరల్‌ : కొలనుపాక సోమేశ్వర ఆలయ పూజారిని సన్మానిస్తున్న బీజేపీ నాయకులు


యాదగిరిగుట్ట : డాక్టర్‌ రచ్చ యాదగిరిని సన్మానిస్తున్న నాయకులు

వలిగొండ : మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి పర్వదినం పురస్కరించుకుని గురువారం ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు వ్రతాలు, అభిషేకాలు నిర్వహించారు.

ఆలేరురూరల్‌ : మండలంలోని కొలనుపాకలోని శ్రీ సోమేశ్వర ఆలయం, జైన్‌ మందిర్‌ ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు చేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు కుమారస్వామి ఆధ్వర్యంలో పలువురిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్‌ మెంబర్‌ శ్రీనివాస్‌, బైరి మహేందర్‌, రాజు, శ్రీనివాస్‌, అమరేందర్‌, మిట్టపల్లి భాస్కర్‌ తేరాల శంకర్‌, శ్రీకాంత్‌, శివ పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

రాజాపేట : గురుపౌర్ణమిని పురస్కరించుకుని మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో పలువురు పురోహితులను, గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దాచపల్లి రాజు, బీజేపీ ప్రధాన కార్యదర్శి మెండు భగవాన్‌ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు శంకర్‌ పాల్గొన్నారు.

సీనియర్‌ పాటోగ్రాఫర్లకు సన్మానం

ఆలేరు: గురుపౌర్ణమి సందర్భంగా పట్టణానికి చెందిన సీనియర్‌ పాటోగ్రాఫర్లు తునికి రోశయ్య, తాల్క రాములును గురువారం ఫొటో, వీడియోగ్రాఫర్ల సంఘం నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో తునికి దశరథ, శ్రీనివాస్‌,రాయపురం నర్సింహులు, మధు,కోలా నరేష్‌కుమార్‌, కోలా లింగం, సీసా రాజేష్‌, రాయపురం శేఖర్‌,గంజి వెంకటేష్‌, వట్టిపల్లి శివ, రాయపురం భాస్కర్‌, వెంగల్‌ దాస్‌, శ్రీకాంత్‌, చింతల ఉదయ్‌ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట : గురుపౌర్ణమిని పురస్కరించుకుని యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన డాక్టర్‌ రచ్చ యాదగిరిని గురువారం పలువురు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బొమ్మగాని రాజమణి, కర్రె ప్రవీణ్‌, రచ్చ శ్రీనివాస్‌, కాధూరి అచ్చయ్య, ప్రసాద్‌ గౌడ్‌, శివ, ప్రవీణ్‌, ఆకుల అనిల్‌, విజయ్‌, జశ్వంత్‌ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఆలేరు : సీనియర్‌ పాటోగ్రాఫర్లను సన్మానిస్తున్న పాటో, వీడియో గ్రాఫర్స్‌ సంఘం సభ్యులు


రామన్నపేట : ఆంజనేయస్వామి ఆలయ పూజారిని సన్మానిస్తున్న బీజేపీ నాయకులు


రాజాపేట : పురోహితులు, గురువులను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు


భువనగిరి : రమణేశ్వరంలో రమణానంద మహర్షికి పాద పూజ చేస్తున్న భక్తులు

అక్రమ నిర్మాణాలు ఆపాలి


మున్సిపల్‌ కమిషనర్‌తో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో సర్వేనంబర్‌ 176లోని బఫర్‌జోన్‌లో గల నాలా స్థలాన్ని ఆక్రమించి చేపట్టిన అక్రమ నిర్మాణాలను ఆపాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్‌, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్‌ దూడల భిక్షంగౌడ్‌ డిమాండ్‌ చేశారు. గురువారం బీజేపీ ఆధ్వర్యంలో ఆర్డీఓ, మున్సిపల్‌ కార్యాలయాల్లో వినతిపత్రాలు అందజేశారు. మున్సిపల్‌ కమిషనర్‌కు సమస్యను వివరించారు. గతంలో నాలా స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేపడితే అప్పటి కలెక్టర్‌ కూల్చివేయించారని గుర్తు చేశారు. తిరిగి అదే నాలాపై అక్రమ నిర్మాణాలు జరుగుతున్న ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీశారు. కార్యక్రమంలో బీజేపీ మండల, మున్సిపల్‌ అధ్యక్షులు కైరంకొండ అశోక్‌, కడారి కల్పన యాదవ్‌, నాయకులు పోలోజు శ్రీధర్‌బాబు, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, చినుకని మల్లేష్‌, గుజ్జుల సురేందర్‌రెడ్డి, జంగయ్య, యా దయ్య, భిక్షపతి, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

సహకారం అభినందనీయం

మోటకొండూర్‌: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని ఎంఈఓ కేతిరెడ్డి రఘురాంరెడ్డి అన్నారు. మండలంలోని దిలావర్‌పూర్‌ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు ఏషియన్‌ పేంట్స్‌ వేయించిన దాత గొలను అంజయ్యను గురువారం సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం తాళ్లపల్లి మీరా, ఉపాధ్యాయులు మధురవాణి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

చౌటుప్పల్ : ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి టీఎస్‌ యూటీఎఫ్‌ జిల్లా అధ్యక్షుడు ముక్కెర్ల యాదయ్య ప్రభుత్వాన్ని డిమాండ్‌ చేశారు. గురువారం టీఎస్‌ యూటీఎఫ్‌ సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ సమావేశంలో కొనను మమత, కె.శ్రీనివాస్‌, పరమేష్‌, జగన్‌, వెంకటేష్‌, శ్రీరాములు, ప్రసాద్‌, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

ఆలేరురూరల్‌ : మండలంలోని కొలనుపాక గ్రా మంలోని ప్రభుత్వ భూమిలో పేదలకు ఇళ్ల స్థలా లు ఇవ్వాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్‌ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు చెక్క వెంకటేష్‌, సత్తయ్య, కనకయ్య, పరుశరాములు, సంపత్‌, రవి, ప్రవీణ్‌, భవాని పార్వతి, భాగ్యమ్మ పాల్గొన్నారు.

మోనూ ప్రకారం భోజనం అందించాలి

● కలెక్టర్‌ హనుమంతరావు


కొలనుపాక జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న కలెక్టర్‌ హనుమంతరావు

ఆలేరురూరల్‌ : విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని కలెక్టర్‌ హనుమంతరావు అన్నారు. గురువారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు వడ్డించారు. విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తాజా కూరగాయలతో మంచి రుచికరమైన ఆహారాన్ని అందించాలన్నారు. విద్యార్థులకు ఇప్పటి నుండే వార్షిక పరీక్షలకు సిద్ధం అయ్యేలా బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. స్థానికంగా ఉన్న టీచర్లు ప్రతి ఆదివారం పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. అనంతరం మండలంలోని మంతపురి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. లబ్ధిదారుల ఖాతాలో ప్రతి సోమవారం నగదు జమ చేయనున్నట్లు తెలిపారు. ఇసుక, సిమెంట్‌, స్టీల్‌, ఇటుక తక్కువ రేట్లకి వచ్చే విధంగా అధికారులు చొరవ చూపాలన్నారు. ఆయన వెంట తహసీల్దార్‌ ఆంజనేయులు, ఎంపీడీఓ సత్యాంజేయప్రసాద్‌, గ్రామ కార్యదర్శులు శ్రీకాంత్‌, సంపత్‌, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి


పీహెచ్‌సీ వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్‌ భాస్కర్‌రావు

ఆత్మకూరు(ఎం): ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఉప కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని అదనపు కలెక్టర్‌ భాస్కర్‌రావు అన్నారు. గురువారం మండలంలోని పీహెచ్‌సీని ఆయన అకస్మీకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో ఏర్పడ్డ నీటి సమస్య పరిష్కరిస్తామన్నారు. అనంతరం మండల పరిషత్‌ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆర్థిక సమస్యలతో ఇందిరమ్మ ఇల్లు కట్టుకోలేని వారిని గుర్తించి బ్యాంకు రుణ సౌకర్యం కల్పించాలన్నారు. మండలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు. విధుల పట్ల అలసత్వం వహిస్తున్న ఏపీఎం కిరణ్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఆయన వె ంట ఎంపీడీఓ రాములు నాయక్‌, వైద్యాధికారి డాక్టర్‌ వంశీకృష్ణ, డీటీ ఎండీ షఫీయోద్దీన్‌, హౌజింగ్‌ ఏఈ రవిచంద్ర, సీసీ లోడీ భాస్కర్‌, సూపరింటెండెంట్‌ లోకేశ్వర్‌రెడ్డి, పలువురు వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

నిరుపయోగంగా వాటర్‌ట్యాంక్‌


పాచిల్లలో నిరుపయోగంగా ఉన్న వాటర్‌ ట్యాంక్‌

గుండాల : ప్రజల దాహార్తిని తీర్చేందుకు గ్రామాల్లో ఏర్పాటు చేసిన మినీవాటర్‌ ట్యాంకులను పట్టించుకోకపోవడంతో అవి నిరుపయోగంగా మారుతున్నాయి. మండలంలోని పాచిల్ల గ్రామంలో గత ప్రభుత్వం 50 వేల నీటి సామర్థ్యం గల నీటి ట్యాంకును రూ.2 లక్షలతో నిర్మించారు. నిర్మాణం చేపట్టిన కొన్నాళ్లు వాటర్‌ ట్యాంకులో నీటిని నింపి వినియోగించారు. ప్రస్తుతం ఆ ట్యాంకుకు నీటిని సరఫార చేయడం లేదు.దఈంతో ఆ ట్యాంకు నిరుపయోగంగా మారింది. ట్యాంకుకు మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.

దేశభక్తిని పెంచుకోవాలి

బొమ్మలరామారం : యువత దేశ భక్తిని పెంచుకోవాలని ఆంధ్రప్రదేశ్‌ జూడో అసోసియేషన్‌ సీఈఓ నమిశెట్టి వెంకట్‌ అన్నారు. మండలంలోని యావపూర్‌లో గల యువ డిఫెన్స్‌ అకాడమీలో గురువారం డిఫెన్‌ డింగ్‌ డ్రీమ్‌ – స్టూడెంట్‌ డెవలప్‌మెంట్‌ ప్రోగ్రామ్‌ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిట్‌ ఫర్‌ లైఫ్‌ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్‌ నేషనల్‌ య్యూమిక్‌ రైట్స్‌ కమీషన్‌ సభ్యుడు, పర్యావరణవేత్త డాక్టర్‌ రాజయోగి భాస్కర్‌ నాయుడు చతుర్వేది, మార్షల్‌ ఆర్ట్స్‌ కోచ్‌ డాక్టర్‌ మురళి కృష్ణ, శ్రీనివాస్‌, యువడిఫెన్స్‌ అకాడమీ కరస్పాండెంట్‌ పీవీ రావు, భాస్కర్‌, ప్రిన్సిపాల్‌ శాంతి, రాజ్‌ గోపాల్‌, చందన పాల్గొన్నారు.

సమ్మె పోస్టర్‌ ఆవిష్కరణ

రామన్నపేట: విద్యుత్‌శాఖలో స్టాండింగ్‌ ఆర్డర్స్‌ను రద్దు చేసి ఏపీఎస్‌ఈబీ రూల్స్‌ను అమలు చేయాలని రామన్నపేట సబ్‌డివిజన్‌ ఆర్టిజన్‌ కార్మిక సంఘ నాయకులు డిమాండ్‌ చేశారు. గురువారం రామన్నపేట సబ్‌స్టేషన్‌ ఆవరణలో ఈ నెల 14 నుంచి చేపట్టనున్న ఆర్టిజన్‌ కార్మికుల సమ్మె పోస్టర్‌ ఆవిష్కరించారు. ఒకే వ్యవస్థలో రెండురకాల రూల్స్‌ను అమలు చేయడంతో ఆర్టిజన్‌ కార్మికులు తీవ్రంగా నష్ట పోతున్నారనిఆవేదన వ్యక్తం చేశారు. యూనియన్లకు అతీతంగా ఆర్టిజన్‌ కార్మికులు సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తిని కర్ణ, చిన్నారావు, గోలి కృష్ణ, కిషన్‌, అస్లాం, మీర్జా అర్షద్‌బేగ్‌ పాల్గొన్నారు.

యూరియా కొరత లేకుండా చూడాలి : ఏడీఏ

మోటకొండూర్‌ : యూరియా కొరత లేకుండా చూడాలని ఏడీఏ శాంతి నిర్మల అన్నారు. గురువారం మండల కేంద్రంలోని యూరియా నిల్వల గోదాంలను తనిఖీ చేశారు. అనంతరం విత్తన, ఎరువుల దు కాణాల్లో స్టాక్‌ రికార్డులను పరిశీలించారు. ఫర్టిలైజర్‌ కొనుగోలు చేసే సమయంలో రైతులు ఆధార్‌, పట్టాదార్‌ పాస్‌పుస్తకం జిరాక్స్‌ను తీసుకురావాలని సూచించారు. ఆమెవెంట ఏఓ రమాదేవి, ఏఈఓలు తదితరులు ఉన్నారు.

దోతిగూడెంలో స్వచ్ఛత పక్వాడా

భూదాన్‌పోచంపల్లి: మండలంలోని దోతిగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఇండియన్‌ ఆయిల్‌ కార్పొరేషన్‌ లిమిటెడ్‌ హైదరాబాద్‌ యూనిట్‌ ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛత పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. పరిసరాల పరిశుభ్రత, పచ్చదనం, పర్యావరణంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. విద్యార్థులకు క్విజ్‌, డ్రాయింగ్‌ పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. విద్యార్థులకు బ్యాగులు, షూ, సాక్స్‌, నోటు పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కంపనీ ప్రతినిధులు సోహమ్‌ మాలకర్‌, వెంకట్రామ్‌, శంకర్‌నారాయణ, జాహ్నవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బస్సు సర్వీస్‌ పునరుద్ధరించాలని ధర్నా


యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

యాదగిరిగుట్ట: పట్టణంలోని బాలికల వసతి గృహం నుంచి పాత గోశాలలోని జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాల వరకు గతంలో నడిపించిన బస్సును పునరుద్ధరించాలని డిమాండ్‌ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో గురువారం యాదగిరిగుట్ట ఆర్టీసీ బస్‌ డిపో ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్‌ మాట్లాడుతూ.. బాలికల వసతి గృహం నుంచి పాఠశాల వరకు వెళ్లేందుకు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అనంతరం డిపో అధికారులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య, కిసాన్‌ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుంటిపల్లి సత్యం, ప్రధాన కార్యదర్శి మందోజి నరేష్‌, గోపగాని ప్రసాద్‌, ఉపాధ్యక్షుడు గౌలికార్‌ జవహర్‌, కార్యదర్శులు ఆలేటి కర్ణ, పలుగుల సురేష్‌, దొమ్మాట ప్రభాకర్‌, సీనియర్‌ నాయకులు తాళ్ళ భాస్కర్‌రెడ్డి, బొమ్మగాని రాజమణి, బెలిదే అశోక్‌, ఎరుకల చైతన్య, సుడుగు రాజిరెడ్డి, బోడా బుచ్చిబాబు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే వరకు పోరాడుతాం


ధర్నాలో పాల్గొని మాట్లాడుతున్న ఎండీ జహంగీర్‌

భువనగిరిటౌన్‌ : పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే వరకు పోరాడతామని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండీ జహంగీర్‌ అన్నారు. గురువారం సీపీఎం ఆధ్వర్యంలో కలెక్టరేట్‌ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూమిలో పేదలు గుడిసెలు వేసుకుంటే వాటిని కూల్చేసి తగలబెట్టడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఈ నెల 20 తరువాత ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. అనంతరం అదనపు కలెక్టర్‌ వీరారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యుడు గంధమల్ల మాతయ్య, కల్లూరి నాగమణి, పట్టణ నాయకులు బర్ల వెంకటేష్‌, వల్దాసు అంజయ్య, కొత్త లక్ష్మయ్య, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, డివైఎఫ్‌ఐ జిల్లా కమిటీ సభ్యులు ఎండీ సలీం, రజక సంఘం జిల్లా కార్యదర్శి వడ్డే మాన వెంకటేష్‌ తదితరులు పాల్గొన్నారు.

గోరింటాకు ఉత్సవం


గోరింటాకు వేడుకల్లో పాల్గొన్న మహిళలు

మోత్కూరు : మున్సిపల్‌ కేంద్రంలో గోరింటాకు ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గోరింటాకు చెట్టును ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. గోరింటాకు పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో జినుకల కవిత, వడకాల చంద్రకళ, కళమ్మ, జయమ్మ, నిర్మల, ఉమ, వరమ్మ, కమల, సోని, పోశమణి, అనిల్‌, అరుణ, మానస, యమున, కవిత పాల్గొన్నారు.